WANTED
ప్రభాత సూర్యుడు
E-mail: upendrabbk@gmail.com,
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు ఈ నెంబర్ లో సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఎడిటర్
చెరుకు ఉపేందర్
70326 93467

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

సంపుటి : 01 | సంచిక : 307 | హైదరాబాద్ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | మంగళవారం 07-05- 2024 | పేజీలు : 4 | వెల : రూ. 5/-



- ప్రతాపం చూపిస్తున్న భానుడు
- అక్కడక్కడా వర్షాలతో కొంత చల్లని వాతావరణం
- తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడే ఛాన్స్

2వ పేజీలో...

## ఉభయ తెలుగు రాష్ట్రాల్లో

# నిప్పులవాన

హైదరాబాద్, : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భానుడు నిప్పులు కురిపిస్తోన్న వేళ హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రజలకు కూల్ న్యూస్ అందించింది. రాగల 5 రోజుల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించిన అధికారులు.. ఈ మేరకు ఆయా జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, కొన్ని జిల్లాల్లో వడగాలులు కూడా కొనసాగే అవకాశాలున్నాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అటు, ఆదివారం ములుగు జిల్లా భారీ వర్షంతో ప్రజలు ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం పొందారు.



## ఒడిషాలో డబుల్ ఇంజిన్

అధికారంలోకి రాగానే హామీలు నెరవేరుస్తా
ఒడిషా ప్రచారంలో ప్రధాని మోదీ

# సర్కార్ ఏర్పాటు

2వ పేజీలో...



2వ పేజీలో...

## దిల్లీ మద్యం కేసు..

# కవితకు మళ్లీ చుక్కెదురు

### బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ

న్యూఢిల్లీ, : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోమారు నిరాశే ఎదురయ్యింది. బెయిల్ ఇచ్చేందుకు కోర్టు తిరస్కరించింది. ఇప్పట్లో బెయిల్ వచ్చే అవకాశాలు అస్సలు కనిపించట్లేదు. తనకు బెయిల్ మంజూరు చేయాలని సీబీఐ ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు తిరస్కరించింది. ఈడీ, సీబీఐ కేసుల్లో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ రెండింటినీ కోర్టు కొట్టేసింది. దీంతో కవితకు మరో బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది. కాగా.. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేయడానికి అధిష్టానం కవితను స్టార్ క్యాంపెయినర్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని కోర్టుకు తెలియజేస్తూ.. ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని చెప్పినప్పటికీ రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. మరోవైపు.. మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్-45 ప్రకారం బెయిల్ అర్హత ఉందన్న విషయాన్ని పిటిషన్‌లో కవిత పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ఇదివరకే న్యాయస్థానం విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఇవాళ కవిత బెయిల్‌పై రౌస్ ఎవిన్యూ స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా.. తిరస్కరిస్తూ తీర్పును వెలువరించారు. కాగా.. లిక్కర్ కేసులో మార్చి 15న కవితను ఈడి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అలాగే తీహార్ జైల్లో ఉన్న ఆమెను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది.



2వ పేజీలో...

## కాంగ్రెస్ అరచేతిలో

# వైకుంఠం

### మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కారు
### ఎన్నికల ప్రచారంలో మండిపడ్డ కెటిఆర్

సిరిసిల్ల, : కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపెట్టి.. మోచేతికి బెల్లం పెట్టీ మోసపూరిత హామీలతో గెలిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో ఒక్కటి అమలు చేసి మొగుళ్లకు మహిళకు తాకులాట పెట్టిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయా? చెప్పాలరన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతి నగర్, గాంధీచౌక్, తెలంగాణ చౌక్‌లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి.. కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు.



2వ పేజీలో...

### రిజర్వేషన్ల పరిమితిని 50శాతం పరిమితి తొలగిస్తాం

దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనుల కోటా పెంచుతాం
రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి
మధ్యప్రదేశ్ ప్రచారంలో రాహుల్ వెల్లడి



## రాంచీలో ఈడీ

# దాడులు..

### మంత్రి వ్యక్తిగత సహాయకుడి ఇంట్లో కట్టలు కట్టలుగా బయటపడ్డ నగదు

జార్ఖండ్ రాజధాని రాంచీ లోని పలు ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోమవారం వరుస దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో లెక్కల్లో చూపని సుమారు రూ.25 కోట్ల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. జార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖలో కొన్ని పథకాల అమలులో అవకతవకలు జరగడంతో మనీ లాండరింగ్ కేసు నమోదైంది. ఈ వ్యవహారంలో గతేడాది ఫిబ్రవరిలో ఆ శాఖ చీఫ్ ఇంజనీర్ వీరేంద్ర రామ్‌ను ఈడీ అరెస్టు చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఈడీ అధికారులు ఇవాళ రాంచీలోని సుమారు 10 ప్రాంతాల్లో ఏకాలంలో వరుస దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మంత్రి ఆలంగీర్ ఆలం వ్యక్తిగత సహాయకుడు సంజీవ్ లాల్ నౌకర్ ఇంట్లో కట్టలు కట్టలుగా నగదు బయటపడింది. పట్టుబడిన నగదు విలువ సుమారు రూ.25కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఇతర ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు.

## రిజర్వేషన్ల పరిమితిని 50శాతం పరిమితి

# తొలగిస్తాం

దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనుల కోటా పెంచుతాం
రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి
మధ్యప్రదేశ్ ప్రచారంలో రాహుల్ వెల్లడి



2వ పేజీలో...

భోపాల్, : కుల ఆధారిత రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం గరిష్ఠ పరిమితిని తొలగించి దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు రిజర్వేషన్ల కోటాను కాంగ్రెస్ పెంచుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని రత్నాంలో ఒక ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని చెప్పారు.రాజ్యాంగాన్ని అంతం చేయాలని, మార్చాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆలోచిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. జల్(నీరు), జంగల్(అడవులు), జమీన్(భూమి)పై రాజ్యాంగం మీకు హక్కు ఇచ్చిందని, ఆ హక్కులను తొలగించాలని, సంపూర్ణ అధికారం తన వద్దనే ఉంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారని చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని రాహుల్ ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ కారణంగానే 400కి మించి సీట్లు కావాలంటూ బిజెపి నాయకులు నినాదాలు ఇస్తున్నారని, అయితే 400 మాట అటుంచి కనీసం 150 సీట్లు కూడా ఆ పార్టీకి రావని ఆయన జోస్యం చెప్పారు. రిజర్వేషన్లు తొలగిస్తామని వారు అంటున్నారని, కాని 50 శాతానికి మించి మీకు రిజర్వేషన్లు పెంచుతామని తాను ఈ వేదిక నుంచి హామీ ఇస్తున్నానని రాహుల్ తెలిపారు.



2వ పేజీలో...

## బిసి ఓట్లే లక్ష్యంగా..

# కాంగ్రెస్ ఎత్తులు

### బిసి నినాదంతో ప్రచారహోరు
### కలసి వస్తున్న కులగణన నినాదం

హైదరాబాద్, : కాంగ్రెస్ ఎన్నికల దూకుడులో పావులు కదుపుతోంది. పాతకాపులను తిరిగి పార్టీలోకి రప్పించే క్రమంలో ప్రస్తుతం బిఆర్ఎస్,బిజెపిల్లో ఉన్న నేతలను తిరిగి కాంగ్రెస్‌లోకి రప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగాయి. ఇప్పుడు కులగణన డిమాండ్‌తో మరింత పట్టు సాధిస్తోంది. రిజర్వేషన్ల రద్దు, కులగణన కాంగ్రెస్‌కు కలసివచ్చే అంశాలుగా మారాయి. తెలంగాణ సెంటిమెంట్‌తో కాంగ్రెస్ ఆకట్టుకుంటోంది. గుజరాత్ పెత్తనం ఏంటనే చర్చను సిఎం రేవంత్ లేవనెత్తడంతో ఇప్పుడు బిజెపిక కొంత మైనస్‌గానే మారిందని చెప్పాలి. లోకల్ బిజెపి లీడర్లు చెప్పిన విషయాలతో బిజెపి నేతలు అమిత్ షా, మోడీలు మాట్లాడి అభాసు పలవుతున్నారు.

మంగళవారం
మే 07
2024

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిప్పులవాన

**మొదటిపేజీ తరువాయి...**

ఏటూరునాగారం మండల కేంద్రంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొన్నిచోట్ల గాలి వేగానికి ఇళ్ల పైకప్పులు ధ్వంసమయ్యాయి. ఆకస్మిక వర్షాలతో పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. మంగళవారం సిద్దిపేట, రంగారెడ్డి, భువనగిరి, వికారాబాద్, మహబూబ్ నగర్ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, భువనగిరి, హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. బుధ, గురువారాల్లోనూ పలు చోట్ల భారీ, మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని



వెల్లడించారు. మరోవైపు, ఏపీలోనూ అధిక ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్న క్రమంలో అమరావతి వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ద్రోణి ప్రభావంతో ఈ నెల 7న రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, చిత్తూరు, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవొచ్చని తెలిపారు. మిగిలిన చోట్ల తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించారు. ఆది, సోమవారాల్లో కోస్తాంధ్ర, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలతో పాటు గంటకు 40 – 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పారు. అటు, ఇప్పటికే ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల, తిరుపతి సహా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి.

# ఒడిషాలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు



భువనేశ్వర్, : ఒడిశాలో రెండు యాగాలు జరుగుతున్నాయని.. ఒకటి దేశంలో మరోసారి ఎన్డీఏ సర్కార్ ఏర్పాటు చేయడానికి, మరోటి రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని డబల్ ఇంజిన్ సర్కార్ కోసమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మోదీ సోమవారం బర్హంపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఒడిశాలో బీజేపీ డబల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ రాబోతోందని

**మొదటిపేజీ తరువాయి...**

మీ ఉత్సాహం తెలియజేస్తోంది. బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం అందించడానికి నేను ఒడిశా వచ్చాను. అధికారంలోకి రాగానే వేం ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా నెరవేరుస్తాం. ఇది మోదీ హామీ. ఇక్కడ అధికారంలో ఉన్న బిజు జనతా దళ్ ప్రభుత్వ గడువు జూన్ 4తో ముగుస్తుంది. జూన్ 10న భువనేశ్వర్‌లో బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుంది. ఇవాళే మీ అందరినీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నా' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా మోదీ అధికార బీజేడీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలపై మండిపడ్డారు. సీఎం నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ సర్కార్ ధనిక రాష్టాన్ని అప్పులపాలు చేసిందని.. పేదల సంఖ్య రాష్ట్రంలో విపరీతంగా పెరిగిందని.. అందుకు బీజేడీ, కాంగ్రెస్ పార్టీలు బాధ్యులని అన్నారు. రాష్ట్రంలో 50 ఏళ్లు కాంగ్రెస్, 25 ఏళ్లు బీజేడీ పాలించాయని.. పేదల సంఖ్య పెరగడంపై ఆయా పార్టీలు ఏం సమాధానం చెబుతాయని ప్రశ్నించారు. లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పి బీజేపీని గెలిపించాలని మోదీ కోరారు. ఒడిశాలో మే 13న ఒకేసారి అసెంబ్లీతో పాటు సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.

# బిసి ఓట్లే లక్ష్యంగా కాంగ్రెస్ ఎత్తులు

**మొదటిపేజీ తరువాయి...**

ఎందుకంటే నాలుగు నెలలకే అప్పుడే విమర్శలు చేయడం ప్రజల్లో కూడా వ్యతిరేకత కనిపిస్తోంది. మరోవైపు అసెంబ్లీలో విజయం సాధించినట్లుగానే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రధానంగా బిసిల ఓట్లను దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాంతాల నేతలను కాంగ్రెస్‌లోకి రప్పించే యత్నాలు జరుగుతున్నాయి. బిసిలను మచ్చిక చేసుకునే యత్నాల్లో భాగంగా ప్రయత్నాలు జాగ్రత్తగా చేస్తున్నట్లుగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్కొక్కరుగా తిరిగి పార్టీలో చేరుతున్నారు. తెలంగాణలో కూడా మళ్లీ అందరినీ రప్పించి పార్టీని ఎన్నికల యుద్ధానికి సిద్ధం చేస్తుతున్నారు.

మొత్తంగా ఇప్పుడు తాజా పరిణామాలు,, సవాళ్లను పరిశీలిస్తే కాంగ్రెస్ గూటికి ఎందుకు చేరబోతున్నారన్నది స్పష్టంగా తెలుస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలతో భ్రమలు తొలగిపోయిన చాలామంది నేతలు ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. కాంగ్రెస్‌లో చేరికకు ఇప్పటికే రంగం సిద్ధం చేసుకున్న అనేకులు తమ అనుచరలుతో కలసి వస్తున్నారు. బిఆర్ఎస్ లేదా బిజెపి పార్టీలో తనకు విలువ లేకుండా పోయిందని గుర్తించిన వారంతా వెల్లగా బయటకువచ్చేందుకు నిర్ణయించుకుంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో ఐదేళ్ల పాటు ఉంటే ఏదో ఓ నామినేటెడ్ పదవయినా దొరుకుతుందన్న ధీమాలో ఉన్నారు. ఈ క్రమంలో పార్టీతో అమీతుమీకి సిద్ధమయ్యారు.

బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన వెంటనే కాంగ్రెస్‌లో చేరేందుకు అనేకులు ఇప్పటికే రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో అనేకమంది నేతలతో నిరంతరంగా రేవంత్ చర్చిస్తున్నారు. ఇమరోవైపు పార్లమెంట్ ఎన్నికల గడువు సమీపిస్తున్న కొద్దీ అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో ముందుకెళ్తున్నాయి. సినిమా, వ్యాపార రంగాలతో పలువురు ముఖ్యులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు.

# రిజర్వేషన్ల పరిమితిని 50శాతం పరిమితి తొలగిస్తాం

**మొదటిపేజీ తరువాయి...**

భోపాల్, : కుల ఆధారిత రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం గరిష్ఠ పరిమితిని తొలగించి దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు రిజర్వేషన్ల కోటాను కాంగ్రెస్ పెంచుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని రత్లాంలో ఒక ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని చెప్పారు.రాజ్యాంగాన్ని అంతం చేయాలని, మార్చాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆలోచిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. జల్(నీరు), జంగల్(అడవులు), జమీన్(భూమి)పై రాజ్యాంగం మీకు హక్కు ఇచ్చిందని, ఆ హక్కులను తొలగించాలని, సంపూర్ణ అధికారం తన వద్దనే ఉంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారని చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని రాహుల్ ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ కారణంగానే 400కి మించి సీట్లు కావాలంటూ బిజెపి నాయకులు నినాదాలు ఇస్తున్నారని, అయితే 400 మాట అటుంచి కనీసం 150 సీట్లు కూడా ఆ పార్టీకి రావని ఆయన జోస్యం చెప్పారు. రిజర్వేషన్లు తొలగిస్తామని వారు అంటున్నారని, కాని 50 శాతానికి మించి మీకు రిజర్వేషన్లు పెంచుతామని తాను ఈ వేదిక నుంచి హామీ ఇస్తున్నానని రాహుల్ తెలిపారు. పేదలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలకు అవసరమైన మేరకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆదివాసీలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన వార్తలను మీడియా చూపించదని ఆయన ఆరోపించారు. మీ పిల్లలను అత్యాచారం చేస్తారు..మీ భూమిని లాక్కుంటారు..కాని మీడియా ఈ వార్తలను రాయదు. ఇందుకు కారణం ఉంది. ఈ మీడియా కంపెనీలలో ఆదివాసీలు లేరు అని రాహుల్ ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వాన్ని 90 మంది బ్యూరోక్రాట్లు నడుపుతున్నారని ఆయన చెప్పారు. బ్జడెట్‌లను వారే పంపిణీ చేస్తారు. 90 మందిలో ఒకరే ఆదివాసీ. ముగ్గురు వెనుకబడిన తరగతులకు చెందిన వారు. దళిత వర్గాలకు చెందిన వారు ముగ్గురు. మీకు చెందిన వారు మీడియాలో కాని కార్పొరేట్ ప్రపంచంలో కాని లేరు. దీన్ని మార్చాలని మేము భావిస్తున్నాము. అందుకే కులగణన, ఆర్థిక సర్వే జరిపించాలని నిర్ణయించుకున్నాము అని రాహుల్ తెలిపారు. రైతులకు వారి పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, రుణ మాఫీ చేస్తామని ఆయన వాగ్దానం చేశారు. తాము ఇస్తున్న హామీలు ఇవేనని, వీటితో మీ జీవితాలు మార్చివేస్తామని ఆయన ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల నాలుగవ దశలో మే 13న రత్లాంలో పోలింగ్ జరగనున్నది. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి కాంతిలాల్ భూరియా పోటీ చేస్తుండగా బిజెపి తరఫున అనితా నగర్ సింగ్ చౌహాన్ పోటీ చేస్తున్నారు.

# చంద్రబాబు, లోకేష్ కు మళ్లీ నోటీసులు



విజయవాడ, : ల్యాండ్ టైటలింగ్ చట్టం దుష్ప్రచారం కేసులో సిఐడి విచారణ కొనసాగుతోంది. చంద్రబాబు, లోకేష్?లకు సీఐడీ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంశం ఏపీలో తీవ్ర దుమారం రేపుతోంది. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరి నోట ఇదే చర్చనీయాంశంగా మారింది. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు ఆయన కుమారుడు నారా లోకేష్ సీఎం జగన్?పై దుష్ప్రచారం చేశారు. ఏపీలో భూములు అన్నీ సీఎం జగన్ లాక్కుంటారని అసత్య ప్రచారాలు చేశారు. ఈ నేపథ్యంలోనే వైసీపీ నేతలు, లీగల్ సెల్ అధ్యక్షులు పూర్తి సాక్ష్యాధారాలతో ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఈసీ చర్యలు చేపట్టాలని ఏపీ సీఐడీకి ఆదేశించింది. ఈసీ ఆదేశాలతో రంగంలో దిగిన సీఐడీ అధికారులు కేసు దర్యాప్తులో వేగం పెంచారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వ్యవహారంలో ఎవరెవరు భాగస్వామ్యమయ్యారో వారిపై కేసులు నమోదు చేశారు. ఈ తరుణంలోనే టీడీపీ అధినేత చంద్రబాబును ఏ1గా, ఆయన కుమారుడు లోకేష్ ను ఏ2గా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వీరితో పాటు ఐవీఆర్ఎస్ ద్వారా కాల్స్ చేస్తున్న ఏజెన్సీపై కూడా కేసులు నమోదు చేసి విచారిస్తున్నారు. చంద్రబాబు, లోకేష్ కాకుండా మరో 8 మందిపై కేసులు నమోదయ్యాయి. అయితే సీఐడీ నోటీసులు వ్యవహారంపై ఇప్పటి వరకు టీడీపీ స్పందించలేదు. విచారణకు హాజరు కావాలని ఇప్పటికే నోటీసులు పంపించింది సీఐడీ. ఆ నోటీసులపై చంద్రబాబు, లోకేష్?లు స్పందించకపోవడంతో ఈరోజు మరోసారి నోటీసులు జారీ చేసే అవకాశం కనిపిస్తోంది.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్?తో తయారు చేసి అన్ని రాష్ట్రాలకు పంపింది. దేశంలోఉన్న భూ వివాదాలు తగ్గించాలని కేంద్రం నిర్ణయించింది. ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ ముందు భూ సర్వే జరపాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సరిహద్దు తగాదాలు వల్ల ఇబ్బందులు వస్తున్నాయని వాటిని పరిష్కరించేందుకు కేంద్రం ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. డిజిటలైజేషన్ పద్ధతిలో రికార్డులు కూడా అందజేయనున్నారు. ఈ యాక్ట్ ను అమలు చేసేకంటే ముందు సమగ్ర భూ సర్వే పూర్తి చేసి ఆతర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని ఇంప్లిమెంట్ చేస్తాం అని ప్రభుత్వం చెబుతోంది. ఈ వివరాలన్నింటినీ విజయవాడ సెంట్రల్ సిట్టింగ్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఈసీకి తెలిపారు. అయితే ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు సీఎం జగన్ తన ప్రచారంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. భూమిమీద సంపూర్ణ హక్కులను రైతులకు కల్పించడమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని స్పష్టం చేశారు..సీఎం జగన్. చంద్రబాబు ముందు ఈ విషయం తెలుసుకోవాలని సెటైర్లు వేశారు. రాబోయే రోజుల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గొప్ప సంస్కరణ అవుతుందన్నారు. ప్రస్తుతం భూ వివాదాల వల్ల ప్రజలు..అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉందని..ఆ పరిస్థితి ఇకపై ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ యాక్ట్‌కు రూపకల్పన జరిగిందన్నారు. సర్వే పూర్తయ్యాక ఆ భూములపై ఎలాంటి వివాదం లేదని ప్రభుత్వమే గ్యారెంటీ ఇస్తుందన్నారు.

## కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం

**మొదటిపేజీ తరువాయి...**

నేత కార్మికుల కోసం రూ.3వేలకోట్లు ఖర్చు చేసి కార్మికులను కాపాడుకున్నామన్నారు. ఐదేళ్లలో రూపాయి మందు పంచలేదని.. మీరు నాకు ఇచ్చిన దయ అన్నారు. రాజకీయంగా జన్మనిచ్చింది సిరిసిల్లనేనన్నారు. సిరిసిల్ల పట్టణం అతి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. అబద్దాలు చెపితే డిజిటల్ ప్రపంచలో ఒక్క నిమిషాల్లో దొరికిపోయారన్నారు. అన్నమో రామచంద్ర అనే పరిస్థితి వచ్చిందని.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ని పట్టుకొని పట్టుకొని కాంగ్రెస్ నేతలు అనేక మాటలు, బూతులు మాట్లాడుతుందంటూ మండిపడ్డారు. వందరోజుల్లో రైతు రుణమాఫీ, పింఛన్లు వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ఓట్లు చేసుకునేటప్పుడు ఒక లెక్క.. ఓట్లు వేయించుకున్నాకా ఒక లెక్క ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు అంటూ విమర్శించారు. కేసీఆర్ మళ్లీ కావాలంటే మే 13 13న కారు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. అప్పుడే తెలంగాణలో శాసించే అధికారం వస్తుందన్నారు. ామును అందరివాడని.. మతం పేరుతో ఓట్ల రాజకీయం చేస్తున్నారన్నారు. వేములవాడ రాజన్న, కొండగట్టు దేవాలయాలు బీజేపీకి పుట్టకముందు నుండే ఉన్నాయన్నారు. సిరిసిల్లలో అనేక అభివృద్ధి పనులు చేసినా, బీజేపీ ఒక్క పనికి చేసిందా..? ఒక్క శిలాఫలకం వేయని వారికి ఎందుకు ఓటు వేయాలన్నారు. మోదీ ముడిచమురు ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ రేట్లపై పన్నులు వేసి వసూలు చేశారని విమర్శించారు. మనకు ప్రధానమంత్రి కాదని.. పిరమైన ప్రధానమంత్రి అంటూ విమర్శించారు. అప్ కీ బార్ 420 అంటున్నారని.. అక్కరకు రాని సుట్టాలకు ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు.

## రిజర్వేషన్ల పరిమితిని 50శాతం పరిమితి తొలగిస్తాం

**మొదటిపేజీ తరువాయి...**

పేదలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలకు అవసరమైన మేరకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆదివాసీలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన వార్తలను మీడియా చూపించదని ఆయన ఆరోపించారు. మీ పిల్లలను అత్యాచారం చేస్తారు..మీ భూమిని లాక్కుంటారు..కాని మీడియా ఈ వార్తలను రాయదు. ఇందుకు కారణం ఉంది. ఈ మీడియా కంపెనీలలో ఆదివాసీలు లేరు అని రాహుల్ ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వాన్ని 90 మంది బ్యూరోక్రాట్లు నడుపుతున్నారని ఆయన చెప్పారు. బ్జడెట్‌లను వారే పంపిణీ చేస్తారు. 90 మందిలో ఒకరే ఆదివాసీ. ముగ్గురు వెనుకబడిన తరగతులకు చెందిన వారు. దళిత వర్గాలకు చెందిన వారు ముగ్గురు. మీకు చెందిన వారు మీడియాలో కాని కార్పొరేట్ ప్రపంచంలో కాని లేరు. దీన్ని మార్చాలని మేము భావిస్తున్నాము. అందుకే కులగణన, ఆర్థిక సర్వే జరిపించాలని నిర్ణయించుకున్నాము అని రాహుల్ తెలిపారు. రైతులకు వారి పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, రుణ మాఫీ చేస్తామని ఆయన వాగ్దానం చేశారు. తాము ఇస్తున్న హామీలు ఇవేనని, వీటితో మీ జీవితాలు మార్చివేస్తామని ఆయన ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల నాలుగవ దశలో మే 13న రత్లాంలో పోలింగ్ జరగనున్నది. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి కాంతిలాల్ భూరియా పోటీ చేస్తుండగా బిజెపి తరపున అనితా నగర్ సింగ్ చౌహాన్ పోటీ చేస్తున్నారు.

## దిల్లీ మద్యం కేసు.. కవితకు మళ్లీ చుక్కెదురు

**మొదటిపేజీ తరువాయి...**

గత నెల 22న రౌస్ అవెన్యూ కోర్టులో వాదనలు జరుగ్గా న్యాయమూర్తి కావేరీ బవేజా తొలుత మే-02కు తీర్పు రిజర్వు చేశారు. అయితే మే2న తీర్పు వస్తుందని అంతా భావించగా.. ఈడీ కేసులో బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే6కు రిజర్వ్ అయ్యింది. ఈ నేపథ్యంలో రెండు కేసుల్లో బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న వెలువరిస్తామని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఒకవేళ కవితకు బెయిల్ లభిస్తే జ్యుడీషియల్ రిమాండ్ నుంచి మినహాయింపు లభిస్తుందని అందరూ భావించారు కానీ.. అదేమీ జరగలేదు. ఇప్పటికే పలుమార్లు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా కోర్టు తిరస్కరిస్తూనే ఉన్నది. ఆ మధ్య తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని బెయిల్ మంజూరు చేయాలని కోరినప్పటికీ కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కోరగా కోర్టు తిరస్కరించింది.

## ఎమ్మెల్యే కారు ఢీకొని వ్యక్తి మృతి

హైదరాబాద్, : రంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కారును ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందాడు. నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా తలకొండపల్లి మండలం వెల్జాల్‌లో ప్రచారం ముగించుకొని వెళ్తుండగా ఎమ్మెల్యే కారును ఓ బైక్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎమ్మెల్యేకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా, పరిస్థితి విషమంగా ఉండటంతో క్షతగాత్రుడిని కల్వకుర్తిలోని హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పార్లమెంట్ ఎన్నికల్లో 12 నుండి14 సీట్లు గెలుస్తాం

### జగిత్యా ప్రచారంలో వివేక్ వెంకటస్వామి

జగిత్యాల, : తెలంగాణలో కాంగ్రెస్ హవా ఉందన్నారు చెన్నూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. పార్లమెంట్ ఎన్నికల్లో 12 నుండి14 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాలో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి తరుపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోయిందని... బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఏమి చేయలేదన్నారు. మోదీ, అమిత్ షా.. అదానీ, అంబానీ లాంటి పెద్ద పెద్ద వ్యాపారవేత్తల కోసమే పనిచేశారని ఆరోపించారు. వారికే లక్షల కోట్లు రుణమాఫీ చేశారన్నారు. పేదవారికి అకౌంట్లో డబ్బులు వేస్తామని చెప్పి వేయలేదని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని చెప్పారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. జగిత్యాలలో షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చేసే అవకాశం ఉన్నా ఓపెన్ చేయలేదన్నారు. జగిత్యాలలో జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తామని.. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే సబ్ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. 200 కోట్లతో త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని తెలిపారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తాం

## అలియాబాద్ గ్రామంలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

## టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయండి



శామీర్ పేట్: రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం శ్రమిస్తామని అలియాబాద్ మాజీ గ్రామ సర్పంచ్ కుమార్ యాదవ్ అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం అలియాబాద్ గ్రామంలో ఘనంగా ఇంటింటి ప్రచారంలో రాగిడి రజిని, జడ్పిటిసి అనితా లాలయ్య, ఎంపీపీ ఏల్లు బాయ్ బాబు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. సోమవారం మండల పరిధిలోని గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రాగి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలం అయిందని తీవ్రంగా విమర్శించారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే కేంద్రంలో ఇక్కడి సమస్యలపై పోరాడుతారని తెలిపారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి గడ్డపై గులాబీ జెండాను ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగిడి రజిని, జడ్పిటిసి అనిత లాలయ్య, ఎంపీపీ ఎల్లు బాయి బాబు, మండల యూత్ అధ్యక్షుడు బి. నర్సింహా రెడ్డి, మజీద్పూర్ మాజీ సర్పంచ్ సరసం మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురక కుమార్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు, పలు గ్రామస్థాయి అధ్యక్షుడులు, మాజీ వార్డ్ సభ్యులు, అలియాబాద్ టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కందల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ముద్దం మధుసూదన్ రెడ్డి, ఇమ్రాన్, మన్మచారి, అబ్బ గోని మాధవి, నందు, స్వామి, జగదీష్, ఉపేందర్, మల్లేష్ యాదవ్, తాడెం కుమార్, రాజు, మహేష్, పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మంగళవారం
మే 07
2024

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com




# సామాన్యులకు ధారాఘాతం




న్యూఢిల్లీ, : అడ్డూ అదుపు లేకుండా పెరుగుతన్న నిత్యావసరాల ధరలు సామాన్య,మధ్య తరగతి ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. బియ్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఉప్పు, పప్పు, నూనె, పెట్రోల్.. ఇలా అన్నింటి ధరలు అందనంతగా పెరిగిపోతున్నాయి. వీటికి తోడు మందుల ధరలు కూడా సైలెంట్‌గా పెంచేశారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ధరలు దాడి చేస్తున్నాయి. పెట్రో ధరలతో అన్నిరకాల వస్తువుల ధరలు దాదాపు రెండింతలు అయ్యాయి. చాయ్ సింగిల్ కనీసం 15 రూపాయలుగా అమ్ముతున్నారు. మూడేళ్లలో నెలసరి ఇంటి ఖర్చులు ఏకంగా 5 వేలు దాటేశాయి. ఈ ధరాఘాతంతో బతకలేక సామాన్యులు బెంబేలెత్తి పోతున్నారు. ఈ ధరలకు తోడు కరెంటు బిల్లులు, పెట్రోల్ బాదుడు కూడా అదనంగా వచ్చి చేరింది. మరింత అదనంగా జిఎస్టీ వాయిస్తోంది. ప్రభుత్వాలు ధరలను అరికట్టే చర్యలకు పూనుకోవడం లేదు. ధరలు పెరగడం సహజం అన్న ధోరణిలో ఉన్నారు. తమకు అందుబాటులో ఉన్న పెట్రోల్, గ్యాస్, విద్యుత్ తదితర వస్తువులపై వడ్డింపులు వేస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో ధరలపై గట్టిగా మాట్లాడడం లేదు. దీనికితోడు జిఎస్టీ వడ్డింపులు శరాఘతంగా మారాయి. సామాన్యులు బతకడం దుర్లభంగా మారింది. ధరల పెరుగుదలను తలచుకుంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. ఇంటి ఖర్చు సగటున నెలకు రూ.5వేలకు పైగా పెరిగింది. ప్రతి ఒక్కరిపైనా ఏటా 5 నుంచి 10 శాతం పెంపుతో అదనపు భారం తప్పదు. పంటలు దెబ్బతిని గ్రామాల్లో ఉపాధి కరవైంది. అటు పనుల్లేక, ఇటు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. కందిపప్పు, మినప్పప్పు, పెసరపప్పుల ధరల్లో పెరుగుదల అధికంగా ఉంది. కరోనా సమయంలో ధరలు భారీగానే పెరిగినా తర్వాత కాస్త నెమ్మదించాయి. కొంతకాలంగా నిలకడగా సాగుతున్నాయి. గతంలో 3 నెలలకు రూ.333 ఉండే రీఛార్జ్.. ఇప్పుడు రూ.666కు చేరింది. దీనికి తోడు వై-ఫై రూపంలో నెలకు రూ.500 వరకు అదనపు భారం తప్పట్లేదు. కేబుల్ టీవీ ఖర్చు రూ.250 వరకు అదనం. ఒక్కో ఓటీటీ ఛానెల్‌కు సగటున రూ.500 చొప్పున నాలుగు తీసుకున్నా.. రూ.2 వేలు. అంటే నెలకు రూ.166 చొప్పున ఖర్చవుతుంది. ఒక్కో కుటుంబంపైనా మొబైల్, కేబుల్ బిల్లుల రూపంలోనే నెలకు రూ.600 వరకు అవుతోంది. వై-ఫై, ఓటీటీ తీసుకున్న కుటుంబాలకు నెలకు రూ.1,000 చొప్పున తప్పట్లేదు. 2019 మధ్యలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.600 వరకు ఉంది. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.1150అయింది. అప్పటితో పోలిస్తే రాయితీ కూడా తగ్గిపోయింది. రూ.15 చొప్పునే నామమాత్రంగా ఇస్తున్నారు. నెలకు ఒక సిలిండర్ లెక్కన చూస్తే.. ఒక్కో కుటుంబంపై రూ.372 చొప్పున భారం పడుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల గురించైతే చెప్పనక్కర్లేదు. చిరు వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులకు ద్విచక్రవాహనం భారమైపోయింది. నెలకు

## ధరలదాడిపై కిమ్మనని పాలకులు
## ఎన్నికల వేళ పట్టింపులేని నేతలు

సగటున 25 లీటర్ల పెట్రోల్ లెక్కన చూసినా రూ.1,100 వరకు ఖర్చు పెరిగింది. 2019లో రూ.75లోపు ఉన్న పెట్రోల్ ధర.. ప్రస్తుతం రూ.121 వరకు చేరింది. లీటరుకు రూ.45కు పైగానే పెరిగింది. ఇంజిన్ ఆయిల్ ధర రూ.300 నుంచి రూ.500కు చేరింది. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో మరింత ఎగిశాయి. బ్రాండెడ్ టీపొడి ధర గతంలో కిలో రూ.540 ఉండేది. ప్రస్తుతం రూ.780 చొప్పున విక్రయిస్తున్నారు. అల్లం, యాలకులు, తులసి, అశ్వగంధ వంటి ఉత్పత్తులతో తయారయ్యే ఒక సంస్థ టీ పొడి.. 2019లో రూ.380 ఉండేది. ప్రస్తుతం రూ.800కు పైనే చేరింది. లీటర్ పాల ధర గతంలో రూ.55 నుంచి రూ.58 మధ్య ఉండేది. ఇప్పుడు సగటున రూ.64 నుంచి రూ.68 వరకు ఉంది. నెలకు 30 లీటర్లకు రూ.300 అదనంగా ఖర్చవుతోంది. సబ్బులు, డిటర్జెంట్ ఉత్పత్తుల ధరలూ.. 30 శాతం వరకు పెరిగినట్లు అంచనా. వీటికి తోడు ఇంట్లో వాడే ఒంటి సబ్బులు,ఫేస్‌క్రీమ్, షాంపూ ధరలూ రెట్టింపయ్యాయి. పాత్రలు కడిగే సబ్బు ధర మూడేళ్ల కిందట రూ.45 ఉంటే ఇప్పుడు అది 51 శాతం పెరిగి.. రూ.68కి చేరింది. టూత్‌పేస్ట్ ధర 2019లో రూ.79 ఉంటే.. ఇప్పుడు రూ.96 రూపాయలకు పైగానే ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల వస్తువులపైనా ధరలు పెరిగాయి. ఉల్లిపాయల ధరలు 25కిలో దగ్గర స్థిరంగా ఉన్నాయి. అయితే ఈ ధరలపై పాలకులు పట్టించుకోవడం లేదు. వ్యాపారులు ఏ వస్తువు రేటు ఎందుకు పెంచుతున్నారో ఎవరికీ తెలియడం లేదు.

## పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం

### టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, శామీర్ పేట్: మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని యాడారం, మురహరి పల్లి, తుర్కపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం భాగంగా రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజిని ప్రచారంలో పాల్గొని టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి రాగి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పలు గ్రామాల్లో వీధి వీధి తిరుగుతూ ఓటర్లను కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలం అయిందని విమర్శించారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే కేంద్రంలో ఇక్కడి సమస్యలపై పోరాడుతారని తెలిపారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి గడ్డపై గులాబీ జెండాను ఎగరవేస్తామని అన్నారు. ఈ జడ్పిటిసి అనిత లాలయ్య, ఎంపీపీ ఎల్లు బాయ్ బాబు, మునహరిపల్లి మాజీ సర్పంచ్ దారా భాస్కర్, అలియాబాద్ మాజీ సర్పంచ్ కుమార్ యాదవ్, మజీద్పూర్ మాజీ సర్పంచ్ సరసం మోహన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బి. నరసింహారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ అధ్యక్షుడులు నాయకులు అబ్బ బోని మాధవి, నందు, కుమార్, రాజు, స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత

### -మల్లు రవికి అధిక మెజార్టీ ఇచ్చి గెలిపిద్దాం
### -ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించిన సరిత



జోగులాంబ గద్వాల జిల్లా : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్, గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత ప్రచారంలో జోరు పెంచారు. సోమవారం గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్రంతోపాటు పెద్దొడ్డి, కుర్తి రావుల్ చెరువు, మంగంపేట గ్రామాల్లో జెడ్పీ చైర్పర్సన్ సరిత సుడిగాలి పర్యటన చేసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోనే కాకుండా ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి అధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని కోరారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోటుకు కూలీలతో కలిగి పార పట్టి కొద్దిసేపు పనుల్లో పాలుపంచుకున్నారు. ఈ నెల13వ తేదిన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి మల్లురవిని గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని, దీంతో తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఆదివారం జరిగిన జన జాతర బహిరంగ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని ప్రకటించారని, కావున ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంచుకోటలో పట్టు నిలిపేనా



మెదక్,: మెదక్ లోక్ సభ నియోజకవర్గంలో గత ఐదు ఎన్నికల్లలో ఓటమి ఎరుగని భారత రాష్ట్ర సమితికి, ఓటమి రుచి చూపించే శక్తీ కాంగ్రెస్పార్టీకి, భారతీయ జనతా పార్టీకి ఉందా? అని విశ్లేషకులు లెక్కలు వేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో కంటే ఇప్పుడు రాష్ట్రం మొత్తం మీద కొంత బలహీనంగా కనపడుతున్నా, ఇప్పటికీ బీఆర్ఎస్ కు మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధి ఒక కంచుకోటే అంటున్నారు. దాన్ని ప్రతిబింబిస్తూనే, గత అసెంబ్లీ ఎన్నికలలో ఈ లోక్ సభ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకర్గాలలో, ఆరు గెలుచుకుని తన పట్టు నిలుపుకుంది. అయితే, బీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారం కోల్పోవడం, లోక్ సభ ఎన్నికల్లో కూడా ఆ పార్టీ విజయకాశాలకు పెద్ద విఘాతంగా మారింది. అయినా, ఇప్పటికీ మెదక్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పి.వెంకట్రామి రెడ్డి గెలవటానికి మంచి అవకాశాలే ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ విజయావకాశాలు దెబ్బ తీయటానికి సకల ప్రయత్నాలు చేస్తుంది. అన్ని నియోజకవర్గాలలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న లీడర్లను, క్యాడరును తమ పార్టీలోకి ఆహ్వానిస్తుంది. మెదక్ లోక్ సభ పరిధిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి , భూమి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ వంటి బలమైన నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరటం, బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దెబ్బగానే చూస్తున్నారు రాజకీయ విశ్లేషకులు. దాంతోపాటు, కాంగ్రెస్ పార్టీ మరికొంత మంది బీఆర్ఎస్ పార్టీ నాయికలను కూడా, తమ పార్టీలోకి ఆకర్షించే ప్రయత్నం చేస్తుంది. సీనియర్ నాయకులు తూర్పు జగ్గా రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తన విజయం కోసం సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వారి ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలంటే జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే.మరొకవైపు, బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ప్రధాని నరేంద్ర మోదీ చరిష్మా, హిందూ ఓట్లపైన ఆశలు పెట్టుకుని పనిచేస్తున్నారు. సిద్దిపేటలో, అమిత్ షాతో బహిరంగ సభ ఏర్పాటు చేయించిన రఘునందన్ రావు, మెదక్ జిల్లాలోని అల్లాదుర్గంలో నరేంద్ర మోదీ సభ కూడా తనకు అనుకూలంగా మారుతుందని ఆశావహం వ్యక్తం చేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ ఎంత బలహీనంగా మారినా, మెదక్ జిల్లా సీఎం కేసీఆర్ సొంత జిల్లా కావటం, మాజీ మంత్రి హరీశ్ రావు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవటం, బీఆర్ఎస్ పార్టీని ఓడించడం అంత తేలికకాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో, మెదక్ లోక్ సభ నియోజకవర్గం ప్రాంతం, సభలతో, నాయకులు ఆరోపణలు, ప్రత్యారోపణలతో హోరెత్తిపోతుంది.

# కేంద్ర పథకాలు జగన్ సొంత సోకులు

### వికసిత భారత్‌లో మనమూ భాగస్వామ్యం అవుదాం
### రాజమహేంద్ర సిభలో జగన్‌పై పవన్ నిప్పులు


రాజమహేంద్రవరం, : ఏపీ సీఎం జగన్‌పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి పడకేసిందని వివరించారు. రాజమహేంద్రవరంలో జరిగిన ప్రజాగళం సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సొంత పథకాలుగా సీఎం జగన్ బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. వాటికి జగనన్న కాలనీలు అని పేరు పెట్టుకున్నారని విమర్శించారు. జగన్ హయాంలో కుంభకోణాలకు లెక్కే లేదని తెలిపారు. మోదీ వికసిత్ భారత్ కలలో తాము కూడా భాగస్వాములు అవుతామని స్పష్టం చేశారు.'దేశానికి అభివృద్ధితోపాటు గుండె ధైర్యం అవసరం అని, శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే గుండె ధైర్యం కావాలని పవన్ కల్యాణ్ అభిప్రాయ పడ్డారు. మోదీ లాంటి నేత కేంద్రంలో ఉండటంతో గత పదేళ్లగా భారత్ వైపు చూడాలంటే మిగతా దేశాలు భయపడుతున్నాయని వివరించారు. మోదీ గొంతెత్తితే దేశంలోని అణువణువూ స్పందిస్తోంది' అని స్పష్టం చేశారు. హిమాలయ పర్వతాలంత ఎత్తైన జాతీయత మాకు ఉంది.. మోదీ ముందుండి ఏపీని నడిపించాలని కోరారు. గతంలో పద్మ అవార్డులు రాజకీయాలు చేసే వారికి మాత్రమే వచ్చేవని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మోదీ హయాంలో అర్హులకు పద్మ అవార్డులు దక్కుతున్నాయని పేర్కొన్నారు.



135 పద్మశ్రీ అవార్డులు దక్షిణ భారతీయులకు ఇచ్చిన ఘనత మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. భారత్ శక్తిని ప్రపంచానికి చాటిన మహానుభావుడు మోదీ అని స్పష్టం చేశారు. విష ఘడియలు నుంచి అమృత ఘడియలు వైపు మోదీ తీసుకువెళ్లాలని.. మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కాబోతున్నారు అని' స్పష్టం చేశారు. జగన్ ఐదు కోట్ల మందిని హింసిస్తున్నాడని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. జగన్ అవినీతి పాలన అంతమొందించేందుకు మోదీతో కలిసి పనిచేస్తున్నాం అని వివరించారు. అయోధ్యకు శ్రీరామచంద్రుడిని తీసుకొచ్చిన మహానుభావుడు మోదీ అని' పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు.

# కుటుంబ పాలన అంతం చేయాలి...!

### -బిజెపి ఎంపీ అభ్యర్థి: గోమాస శ్రీనివాస్



భీమారం: మండల కేంద్రంలో సోమవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్. ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రోడ్ షో" నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి అభ్యర్థి గోమస శ్రీనివాస్ మాట్లాడుతూ... పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కుటుంబ పాలనను అంతం చేయాలి. 13వ తారీకు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ కుటుంబానికి బుద్ధి చెప్పాలి. అధికారంలోకి రాగానే చెన్నూరు నియోజకవర్గం లో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారు అని ధ్వజమెత్తారు. మోదీ ప్రభుత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్. మండలం ఇంచార్జ్ లు ఆలంబాపు. వైద్యం శ్రీధర్. మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్. ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజేష్ యాదవ్. మాడెం శ్రీనివాస్. మహిళా మోర్చా అధ్యక్షురాలు మేడి విజయ. మరియు ఉపాధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

మంగళవారం
మే 07
2024

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# మా ప్లాట్లను మాకు తిరిగి అప్పజెప్పండి



**- రెండేళ్ల క్రితం ఇస్తానని ఒప్పుకొని మోసం చేశాడు**
**- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పై బాధితుల ఆరోపణలు**

**అబ్దుల్లాపూర్ మెట్ – ప్రభాత సూర్యుడు:** ఒండేళ్ల క్రితం కబ్జాకు గురైన ప్లాట్లను తిరిగి ఇస్తానని ఒప్పందం చేసుకొని ఇవ్వకుండా కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నారని ప్లాట్ల యజమానులు మాజీ ఎంపీ డాక్టర్. బూర నర్సయ్య గౌడ్ పై ఆరోపించారు. రాసుకున్న ఒప్పందం ప్రకారం తిరిగి తమ ప్లాట్లను తమకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం భూ బాధితులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలిపిన వివరాల ప్రకారం.. 2017 సంవత్సరంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలం పసుమాముల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 87, 88 లో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి చేసిన లేఔట్ లో తాము ప్లాట్లు కొనుగోలు చేశామని తెలిపారు. ఇదిలా ఉంటే అదే సర్వే నెంబర్ కు ఆనుకొని ఉన్న 106/2 సర్వే నెంబర్ లో ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుడికి కేటాయించిన 7 ఎకరాల భూమిని 2022 సంవత్సరంలో అప్పటి బిఆర్ఎస్ పార్టీకి చెందిన భువనగిరి మాజీ ఎంపీ, ప్రస్తుత భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మరొక వ్యక్తితో కలిసి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే తమకు చెందినటువంటి 28 ప్లాట్లను కూడా తన భూభాగంలోనకి కలుపుకొని కబ్జా చేశారని ఆరోపించారు. దీనిపై అప్పట్లో ఇరు వర్గాల మధ్య కొంత సరిహద్దు వివాదం చెలరేగడంతో, సర్వే నిర్వహించి ప్లాట్లు కబ్జాకు గురైనట్లు నిర్ధారణ అయితే బాధితులకు కబ్జాకు గురైన ప్లాట్లను అప్పగిస్తానని ఒప్పుకున్నట్లు తెలిపారు. అయితే ఇచ్చిన మాట ప్రకారం రెండేళ్లు గడుస్తున్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ప్లాట్లు ఇవ్వకుండా కాలాయాపన చేస్తూ తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చేసేదేమీ లేక కోర్టును కూడా ఆశ్రయించామని, దీనిపై కోర్టు స్టే విధించిందని వివరించారు. అయినప్పటికీ అట్టి భూమిని డాక్టర్ బూర నర్సయ్య ఇతరులకు అమ్ముకున్నారని తెలిపారు. ఇప్పటికైనా బూర నర్సయ్య గౌడ్ సహృదయంతో తమ ప్లాట్లను తమకు అప్పగించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి వెంకన్న, వనపర్తి కళ్యాణి, గార్లపాటి కుమార్, నాగళ్ళ నరసింహ, శివ్వా రాఘవేందర్, పోలా మాధవి, గార్లపాటి సుధా, మాడం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో చిరుత సంచారం



మెదక్, : మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు గుర్తించామని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నాగరాణి తెలిపారు. ఇబ్రహీంపూర్ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కెమెరా ట్రాప్స్ లో గురువారం రాత్రి ఫారెస్ట్ నర్సరీలో చిరుత పులి సంచరిస్తున్నట్లు రికార్డు అయ్యిందని ప్రకటించారు. చిరుత సంచారం వెలుగులోకి రావటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. భయాందోళనకు గురి కావొద్దన్నారు. ఇబ్రహీంపూర్ అడవిలో నుంచి ఆకు తీసుకురావటంతో పాటు వేరే అవసరాలున్నా ఎవ్వరూ వెళ్లొద్దని హెచ్చరించారు. చిరుత పులి సంచరిస్తున్న కారణంగా ఇబ్రహీంపూర్ పరిధిలోని బోనాల గోవిందా పూర్, కిష్టాపూర్, పులిమామిడి, చిట్టోజ్ పల్లి, రుక్మాపూర్, రాంపూర్, కన్యారం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అడవిలోకి ఎవరూ వెళ్లొద్దన్నారు. నర్సరీలోకి వచ్చిన చిరుత నీరు తాగి అక్కడే కొద్దిసేపు సేద తీరినట్టు అధికారులు గుర్తించారు. అక్కడ ఏర్పాటు చేసిన కెమెరా ట్రాప్స్ లో?. ఒక చుక్కల జింక కూడా వచ్చినట్లు రికార్డు అయింది. నీరు తాగి వెళ్లినట్లు గుర్తించారు. చిరుత పులి( దాడిలో ఆవు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం మాణిక్ నాయక్ తండా శివారులో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం? మాణిక్ నాయక్ తండాకు చెందిన కిషన్ రోజులాగానే తన పశు వులను మంగళవారం సాయంత్రం తర్వాత బావి దగ్గర కట్టేసి ఇంటికి వచ్చాడు. ఉదయం వెళ్లి చూసేసరికి ఆవు రక్తపు గాయాలతో మృతి చెంది ఉంది. కాగా మరో రెండు పశువులు కూడా గాయాపడ్డాయి. చిరుత దాడిలోనే ఆవు మృతి చెందినట్లు అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. గత కొన్నేళ్లుగా తండా పరిసర ప్రాంతాల్లో చిరుత సంచరిస్తూ పశువులను బలి తీసుకున్న సంఘటనలు ఉన్నాయని తండావాసులు భయాందోళనను వ్యక్తం చేస్తున్నారు. గతేడాది ఇదే మాణిక్ నాయక్ తండా శివారులోనే చిరుత దాడిలో ఓఆవు మృతిచెందిందని తెలిపారు. బాధితుడికి పరిహారం అందించడంతోపాటు చిరుతను వీలైనంత త్వరగా బంధించాలని తండా వాసులు కోరుతున్నారు.

# న్యాయ బద్ధంగానే భూమిని కొనుగోలు చేశాం

**- తమపై బురద చల్లి డబ్బులు దడుకోవాలనే ప్రయత్నం**
**- జే ఏ ఆర్స్ర్యాఖ్ అధినేత జక్కిడి రఘువీర్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్, ప్రభాత సూర్యుడు:** తాము ఎవరి ప్లాట్లను కబ్జా చేయలేదని, కబ్జా నేపంతో తమ వ్యాపార కలాపాలను దెబ్బతీసి డబ్బులు దండుకోవాలని దురుద్దేశంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని జే ఏ ఆర్స్ర్యాఖ్ అధినేత జక్కిడి రఘువీర్ రెడ్డి అన్నారు. సోమవారం పసుమాములలో గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. 2022 సంవత్సరంలో మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ వద్ద అబ్దుల్లాపూర్ మెట్ మండలం పసుమాముల గ్రామంలోని సర్వే నెంబర్ 106/2 లో కొంత భూమిని కొనుగోలు చేశామని తెలిపారు. తమ జే ఏ ఆర్ సంస్థ అన్ని పత్రాలను సరిచూసుకొని, సరైన పత్రాలు ఉన్నాయని నిర్ధారణ అయ్యాకనే, ప్రభుత్వ అధికారులచే సర్వే నిర్వహించిన తర్వాతనే భూమిని కొనుగోలు చేశామని అన్నారు. కొందరు వ్యక్తులు తాము కొనుగోలు చేసిన భూమి వద్దకు వచ్చి గత కొంత కాలంగా వారి చెందిన సర్వేనెంబర్ 87, 88 లోని ప్లాట్లను కబ్జా చేశామంటూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తాము ఎవరి భూమి కూడా కబ్జా చేయలేదని, అట్టి ప్లాటు యజమానులకు గాని, తమకు గానీ ఎలాంటి ప్రమేయం లేదని, తాము కేవలం సర్వే నెంబర్ 106/2 లోని 7 ఎకరాల భూమిని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ వద్ద మాత్రమే కొనుగోలు చేశామని, ఆరోపణలు చేస్తున్న సర్వే నెంబర్ 87, 88 లోని భూ బాధితులకు తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమను వ్యాపార పరంగా ఇబ్బందులకు గురిచేసి డబ్బులు దండుకోవాలని దురుద్దేశంతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తులపై తాము న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# అభివృద్ధిలో భారత్ ముందంజ




**రిజర్వేషన్ల రద్దు ప్రచారం దుర్మార్గం**
**మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తాం**
**పెద్దపల్లి ప్రచార సభలో బిజెపి అధ్యక్షుడు నడ్డా**

పెద్దపల్లి, : ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ నంబర్ వన్ అవుతుందని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఫార్మా, పెట్రో కెమికల్స్ రంగాల్లో దేశం రెండో స్థానంలో ఉందని తెలిపారు. పెద్దపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. గతంలో మొబైళ్లు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వాళ్లమని గుర్తుచేశారు. ప్రస్తుతం మేడిన్ ఇండియా ఫోన్లు వాడుతున్నామన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఐదో స్థానంలో ఉందని చెప్పారు. దేశంలో 56 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించినట్లు నడ్డా వివరించారు. 52 వేల కిలోమీటర్ల మేర రైల్వే విద్యుదీకరణ చేసినట్లు తెలిపారు. 'దేశంలో విమానాశ్రయాల సంఖ్య 148కి పెంచాం. లక్షలాది గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాం. 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందిస్తున్నాం. పేదలకు 4 కోట్ల ఇళ్లు కట్టించాం. మోదీ హయాంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. రాష్ట్రానికి వందేభారత్ రైలు సేవలు అందించాం. రెండు పడక గదుల ఇళ్ల పేరుతో కేసీఆర్ మోసగించారు. కేసీఆర్ హామీ ఇచ్చిన 2 పడక గదుల ఇళ్లు మేం పూర్తి చేస్తాం. ప్రధానమంత్రి ఆవాస్ యోజనను కేసీఆర్ ఉపయోగించుకోలేదు. ఇప్పుడు పీఎంఏవై పథకాన్ని రేవంత్‌రెడ్డి కూడా ఉపయోగించుకోవట్లేదు' అని జేపీ నడ్డా విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మతపరమైన రిజర్వేషన్ల కారణంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని జేపీ నడ్డా అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పారు. మోదీ రిజర్వేషన్లు రద్దు చేస్తారని రాహుల్ గాంధీ చెబుతున్నారని, అధి సరికాదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు న్యాయం చేసే విధంగా బీజేపీ పనిచేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సనాతన ధర్మానికి వ్యతిరేకమైన పార్టీ విమర్శించారు.

# నేత కార్మికులను నట్టేట ముంచాడు




***-సిరిసిల్ల లో బీఆర్ఎస్ పీఠాలు కదులుతున్నాయి***
***-సిరిసిల్లలో మాఫియాలకు మూలం కేటీఆర్ అనుచరులు***
***-నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి***

రాజన్న సిరిసిల్ల, :రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల శివనగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు కోసం కేటీఆర్ ఎన్నడూ లేని విధంగా మోకాళ్ళ ప్రదక్షణ, సర్కస్ ఫీట్లు చేస్తూ సిరిసిల్లలో ప్రచారం చేస్తున్నాడని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పీఠాలు కదులుతున్నాయని తెలిసిపోయిందని, అందుకే ఎక్కడలేని ప్రేమను ఒలకబోస్తూ, మొసలి కన్నీరు కారుస్తూ ప్రచారంలోకి దిగాడని అయినప్పటికీ సిరిసిల్ల ప్రజలు నమ్మడం లేదని తేట తెల్లమైందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న అన్ని అరిష్టాలకు కేటీఆర్ కారణమని, ఆయన అనుయాయులు మండలానికి ఇద్దరు, గల్లీకో ఇద్దరు అక్రమాలకు పాల్పడుతూ మాఫియాలకు తెరలేపారని, వారు అధికార దుర్వినియోగం చేస్తే కేటీఆర్ వత్తాసు పలుకుతున్న దానిని ప్రజలు గ్రహించారన్నారు. కేటీఆర్ మోసాలను పద్మశాలీలు అర్థం చేసుకున్నారని, బతుకమ్మ చీరల పేరిట ఆగం చేసి 2022 -23 లో బతుకమ్మ చీరలకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా తన రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు నేతన్నలను వాడుకున్న వైనం ను వారు అర్థం చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వానికి నేతన్నల బకాయిలు ఇవ్వలేక కాదు, 7 లక్షల కోట్ల అప్పులు మోపడం వల్ల వాటిని గట్టెక్కడానికి ప్రయత్నిస్తూ సిరిసిల్ల నేతన్నల బకాయిలను అంచ అంచలుగా చెల్లించాలని నిర్ణయించుకొని సీఎం రేవంత్ రెడ్డి రూ. 50 కోట్లు విడుదల చేశాడని, మిగతా బకాయలు ఎన్నికల కోడ్ ముగియగానే ఇస్తామని సిరిసిల్లలో సీఎం స్వయంగా ప్రకటించాడని తెలిపారు. నేతన్నలకు దీర్ఘకాలిక ప్రణాళిక, శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు. నేత పరిశ్రమకు మౌలిక సదుపాయాల కల్పనలో కేటీఆర్ విఫలమయ్యాడని, ఇక్కడ ఉన్న సైజింగ్, డైయింగ్ పరిశ్రమలను ప్రోత్సహించలేదని, పరమగ్గాలకు 50 శాతం విద్యుత్ రాయితీ ఉండగా వాటిని ఎస్ఎస్ఐ యూనిట్లుగా మార్చి ముందుచూపు లేకుండా 4వ కేటగిరి నుండి 3వ కేటగిరీకి మార్చినందున నేతన్నలు ఆగమయ్యారని, ఈ పరిస్థితిని నేతన్నలు గ్రహించారన్నారు. నేతన్నల లాగే రైతన్నలను కూడా కేటీఆర్ మోసం చేశాడన్నారు. 85 శాతం కాంగ్రెస్ హయాంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మిడ్ మానేరు నిర్మిస్తే అది తమ నిర్మాణంగా బీఆర్ఎస్ చెప్పుకున్నదన్నారు. కేవలం ఏనుగు విడిచి తోకను కట్టి జల దోపిడీ చేస్తూ ఇక్కడి రైతాంగాన్ని ఎండబెట్టారన్నారు. 9వ ప్యాకేజీని పూర్తి చేయకుండా పంద పెట్టారని, ఇంకా 587 ఎకరాల భూముల సేకరణను చేయకుండా వదిలిపెట్టారని ఆరోపించారు. ఒరిజినల్ ప్లాన్ లో లేకున్నప్పటికీ ఇక్కడి మిడ్ మానేరు నీటిని రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ల సామర్థ్యం పెంచుకొని నీటిని నింపుకున్నారని, వీరి స్వార్థ ప్రయోజనాలకు సిరిసిల్ల ప్రజలను నట్టేట ముంచారని మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ వద్ద కేసీఆర్, కేటీఆర్ లకు 300 ఎకరాల భూములు ఉండడంతో మిడ్ మానేరు నుండి నీటిని మళ్లించి వాడుకున్నారని ఆరోపించారు. 9వ ప్యాకేజీ పూర్తి చేయకపోవడం వల్ల 40 వేల ఎకరాలు సాగులోకి రాకుండా పోయిందన్నారు. ఎగువ మానేరు, సింగసముద్రం, వీర్నపల్లి రాయిని చెరువు, జిల్లెల్ల ప్రాంతాలకు నీరు అందకుండా పోయిందన్నారు. నూలుపై జీఎస్టీ విధించడమే కాకుండా టెక్స్ టైల్ పార్క్ వరంగల్ తరలిపోతుంటే బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చూస్తూ ఊరుకున్నాయని అన్నారు. ఇక 400 సీట్లు గెలిస్తే ఇష్టా రాజ్యాంగ రాజ్యాంగాన్ని మార్చుకోవచ్చని, మునుగోడు రాజ్యాంగాన్ని తేవడానికి సిద్ధమయ్యారన్నారు. ఐదేళ్లుగా ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ఉన్న బిజెపి, బీఆర్ఎస్ లు ఓట్ల కోసం ప్రజల వద్దకు వెళుతున్నారని, మీరు చేసిన తప్పులకు ముక్కులు నేలకు రాయాలన్నారు. ప్రశ్నిస్తే ఎదురుదాడికి ప్రయత్నిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ వీటికి భయపడదన్నారు. ఉపాధి కార్మికులకు పని దినాలు తగ్గించి వారి పైసలు వాడుకున్నారని, ఆలస్యంగా వారికి డబ్బులు ఇస్తూ మళ్లీ ఏ మొఖం పెట్టుకొని ఉపాధి కూలీల దగ్గరికి ఓట్ల కోసం వెళుతున్నారని మహేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చొప్పదండి ప్రకాష్, గడ్డం నర్సయ్య, సూర దేవరాజు, ఆకునూరి బాలరాజు, ఎల్ల లక్ష్మీనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు వేముల రవి, రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ పోటీయే కాదు

## బిజెపితోనే మనకు పోటీ : కెటిఆర్



కరీంనగర్: కరీంనగర్‌లో మనకు కాంగ్రెస్‌తో పోటీ లేదు.. బీజేపీతోనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. చిన్నచిన్న మనస్పర్థలు పక్కనపెట్టి పని చేస్తే వినోద్ కుమార్ భారీ మెజార్టీతో గెలుస్తారు.. మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని తంగళ్లపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మోడీ 2014 లో ఎన్నో హామీలు ఇచ్చి గ్దదెనెక్కిండు. అదే ఏడాది బీఆర్ఎస్ కూడా అధికారంలోకి వచ్చింది. ఈ పదేళ్లలో ఏం పనులు చేసినవ్ అని అడిగితే సాయంత్రం దాకా లెక్క చెబుతా. రైతులు, నేతన్నలు, వృద్ధులకు చేసిన మంచి పనులు?అభివృద్ధి పనులు ఎన్నో చేసినం అని చెబుతా. మరి బీజేపోళ్లకు ఎందుకు ఓటు వేయాలో ఒక్క కారణం చెప్పు బండి సంజయ్. ఒక్క పైసా పని చేయకుండా మేము గుడి కట్టినం అంటారు. గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా? కేసీఆర్ కాళేశ్వరం లాంటి ఆధునిక దేవాలయం కట్టిండు. రిజర్వాయర్లు, చెరువులు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేసిండు. వాటికి కూడా మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, రాజరాజేశ్వర సాగర్, కొండ పోచమ్మ సాగర్ అని దేవుళ్ల పేరు పెట్టిండు. మిడ్ మానేరులో సముద్రాన్ని తెచ్చినట్టు నీళ్లతో నింపిండు. మరి దేవుళ్లకు ఇంత సేవ చేసిన కేసీఆర్‌కు ఓటు వేయాల్నా? వద్దా? అనేది ఆలోచించుకోవాలని కేటీఆర్ సూచించారు. ల్గ÷తుల ఆదాయం డబుల్, ప్రతి ఇంటికి నల్లా, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, బు÷-లలెట్ ట్రైన్, రూ. 15 లక్షలు అన్నాడు మోడీ. ఒక్కటన్నా అయ్యిందా? అదే కేసీఆర్ సిరిసిల్ల, కరీంనగర్ పరిధిలో ఎన్నో పనులు చేసిండు. మరి ఏమీ చేయని మోడీకి ఓటు వేద్దామా? చిన్న చిన్న కారణాలతో కేసీఆర్‌కు ఓటు వేయకుండా ఉందామా? మోడీ ఈ దేశానికి చేసిన అతి పెద్ద మోసం?మొత్తం ధరలు పెంచటం. మోడీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది. మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డిజీల్ ధరలు ఎందుకు పెరిగినయ్. ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ. 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. 34 శాతం పన్ను అదనంగా వేసి మన దగ్గర నుంచి 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు వసూల్ చేసినవంటే చెప్పడు. రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ. పద్నాలుగున్నర లక్షల కోట్లు రుణమాఫీ చేసిండు. నేను చెప్పింది తప్పని బండి సంజయ్ నిరూపిస్తే నా రాజీనామా ఆయన చేతిలో పెడతా అని కేటీఆర్ సవాల్ విసిరారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215